# తెలుగు

## పేపరు—I

## (సాహిత్యం)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : మూడు గంటలు | గరిష్ఠ మార్కులు : 250 |

### ప్రశ్నపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయచేసి కింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి.

ఇక్కడ ఎనిమిది ప్రశ్నలను రెండు భాగాలుగా విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద ఐదు ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ మూడింటికైనా ప్రతి భాగం నుండి కనీసం ఒక ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా తెలుగులోనే రాయాలి.

ప్రశ్నలలో సూచించబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న-జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచిపెట్టిన ఏ ఒక్క పుటను గానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

# TELUGU

## PAPER—I

## ( LITERATURE )

| | |
|---|---|
| Time Allowed : Three Hours | Maximum Marks : 250 |

### QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

**Please read each of the following instructions carefully before attempting questions**

There are EIGHT questions divided in two Sections.

Candidate has to attempt FIVE questions in all.

Question Nos. **1** and **5** are compulsory and out of the remaining, THREE are to be attempted choosing at least ONE question from each Sections.

The number of marks carried by a question/part is indicated against it.

Answers must be written in TELUGU.

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.



www.examrace.com

## SECTION—A

**1.** కింది వాటన్నింటికి సమాధానాలు రాయాలి (మీ భాషలోనే రాయాలి). ప్రశ్నల సమాధానాలు *150* పదాలకు మించకుండా ఉండాలి : 10×5=50

*(a)* ప్రాచీనాంధ్ర శాసనాలను (క్రీ.శ. 575 - క్రీ.శ. 1100 వరకు) ఆధారంగా చేసికొని శాసన భాషా పరిణామాన్ని వ్యక్తం చేయండి.

*(b)* తెలుగు భాషకు గల పర్యాయ పదాలను తెలిపి, ఆ పదాల వ్యాప్తిని విశదీకరించండి.

*(c)* తెలుగు భాషా పరిణామంలో జరిగిన అర్థ పరిణామాన్ని సోదాహరణంగా తెలియజేయండి.

*(d)* గ్రాంథిక, వ్యావహారిక భాషావాదాలను విశ్లేషించండి.

*(e)* 'భాష నిత్య ప్రవర్ధమానం' తెలుగు భాషను దృష్టిలో పెట్టుకొని విశదీకరించండి.

**2.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

*(a)* తెలుగు భాషపై సజాతీయ భాషల ప్రభావాన్ని సోదాహరణంగా వివరించండి. 20

*(b)* వాక్యీకరణంలో క్రియాప్రాధాన్యాన్ని వివరించండి. 20

*(c)* మాండలిక భాషలను స్థిరీకరించే విషయంలో ఎదురయ్యే సమస్యలను, పరిష్కార మార్గాలను తెలియజేయండి. 10

**3.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

*(a)* తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినదని సోపపత్తికంగా నిరూపించండి. 20

*(b)* ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాషా పరిరక్షణకు తీసికోవలసిన మార్గాలను విశదపరచండి. 20

*(c)* తెలుగు భాషలో ఆదానంగా గ్రహించిన పోర్చుగీస్ భాషా పదాలను తెలిపి వివరించండి. 10

**4.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :

*(a)* భిన్న అనువాద విధానాలను తెలిపి, ఆంగ్లం నుండి తెలుగులోకి అనువాదం చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను విశదపరచండి. 20

*(b)* 'వ్యక్తినామాల్లో బంధు బోధక పదాలు'. సోదాహరణంగా విశ్లేషించండి. 20

*(c)* తెలుగులోని భిన్న వాక్య నిర్మాణాలను పేర్కొని, వాటి ద్వారా భాషా పరిణామాన్ని విశ్లేషించండి. 10



www.examrace.com

## SECTION—B

**5.** కింది ప్రశ్నలన్నింటికీ సమాధానాలు రాయండి. సమాధానాలు *150* పదాలకు మించరాదు : 10×5=50

(a) ప్రాచీన గద్య శాసనాల్లో (క్రీ.శ. 575 - క్రీ.శ. 1000) ప్రతిబింబించిన సాహిత్య పరిణామాన్ని విశదీకరించండి.

(b) 'నానా రుచిరార్థ సూక్తినిధి నన్నయ భట్టు'. విశ్లేషించండి.

(c) 'అల్లసాని వారి అల్లిక జిగిబిగి' నిరూపించండి.

(d) 'శ్రీనాథుడు రసప్రసిద్ధ ధారాధుని' - వివరించండి.

(e) జానపద సాహిత్యంలోని 'తొలిపాట'లను సోదాహరణంగా వివరించండి.

**6.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. సమాధానం *150* పదాలకు మించకూడదు :

(a) తిక్కన కవితా తత్త్వాన్ని విశ్లేషించండి. 20

(b) ఆముక్తమాల్యదలోని వర్ణనలను సోదాహరణంగా వివరించండి. 20

(c) శతక వాఙ్మయంలో వేమన శతకానికి గల ప్రత్యేకతను విశదీకరించండి. 10

**7.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. సమాధానం *150* పదాలకు మించరాదు :

(a) త్యాగయ్య కీర్తనలలోని వైశిష్ట్యాన్ని తెలియజేయండి. 20

(b) 'చేమకూర వెంకట కవి' 'విజయ విలాసం'లోని కథా కథన విధానాన్ని విశదీకరించండి. 20

(c) ఆధునిక తెలుగు సాహిత్యంలో స్త్రీవాద సాహిత్య ప్రత్యేకతను విశ్లేషించండి. 10

**8.** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. సమాధానం *150* పదాలకు మించరాదు :

(a) అభ్యుదయ కవిత్వానికి, విప్లవ కవిత్వానికి గల భేద, సాదృశ్యాలను విశదీకరించండి. 20

(b) 'వర్తమాన తెలుగు సాహిత్యంలో నవల కంటే కథానికకే ప్రాచుర్యమెక్కువ' - చర్చించండి. 20

(c) 'సంవిధాన చక్రవర్తి నారన సోమన' - వివరించండి. 10

★ ★ ★



www.examrace.com